REGD. NO. A. 40 విడిప్రతి 0-2-0 25-3-55 శుక్రవారం

# జమీన్ రైతు

సంపుటి 27 ❦ మేనేజింగుఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు. సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ❦ సంచిక 12

ఐక్య కాంగ్రెస్‌పార్టీ నాయకుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైన



శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు

# కొత్త పంచాంగం

## — మన్మథ సంవత్సర ఫలం —

**పదివీసముల పంట - సకాల సస్యానుకూల వర్షములు - ప్రజలు ఆరోగ్యవంతులై వుందురు - రాజకీయ అస్థిరత - విగ్రహానుగ్రహ సమర్థతగల పాలకులు - పిడుగులు, వడిగండ్లు కురియుట- రెండు సూర్యగ్రహణములు, ఒక చంద్రగ్రహణము -**

### జగల్లగ్న, వర్షలగ్న విచారణ

ఈ సంవత్సరమున జగల్లగ్న వర్షలగ్నములు కని శుక్రులై నవమ దశమ స్థానముల నస్తమించుట రవి శనులై ఉచ్చ స్వక్షేత్రముల జగల్లగ్నమున శుక్ర గురువీక్షణ సప్తమస్థానం గ్రహరహితమై యుండుటవలన ప్రజలు ఆరోగ్యవంతులై ధర్మాచరణాసక్తి సుఫలములు కల్గి ఆనందము గాయుందురు.

ధన స్థానములు శుభగ్రహయుక్త వీక్షణ శుభులై పంచమ దశమస్థానముల యుండుటవలన ధన కుటుంబ సంతానవృద్ధి కల్గియుందురు. తృతీయ స్థానమున రాజగ్రహయుతి వీక్షణవలన పాలకులు నిగ్రహానుగ్రహ సమర్థతగల వారగుదురు.

జగల్లగ్నమునకు సుఖస్థానమున క్రూరగ్రహ యుతివలన అనారోగ్యము లతిశయించినను వర్షలగ్న కేంద్రమునందు గురుదృష్టి కల్గుట ప్రజలకు పాలకులవలన ఈతిబాధలు కొంత కాలము ధీరితకల్గినను సుఖసంపదలకు కొరత యుండదు.

ఆయుస్థానేశులు ఆయుస్థానములు చూచుట వలన అకాల దుర్మరణములు రావు.

భాగ్యేశులు పరస్పర పరివర్తనవలన దేశము భాగ్యోపేతమై సుఖసంపదలచే విరాజిల్లును.

జగల్లగ్నమున రాజ్యలాభముల అధిపులు శని క్షణ వర్షలగ్నమున రాజ్యేశ ఉచ్చుడై లాభేశ గురువీక్షణ చాతుర్వర్ణగ్రహ సంబంధమువలన ప్రజలు వారి వారి కులాచార కర్మ ధర్మములు ఆచరించి ఐశ్వర్యముచే లాభములు పొందుదురు.

వ్యయేశులు ఉచ్చ స్వక్షేత్రముల బలవంతులై క్రూరగ్రహములైనందున నానావిధముల లాభములకు తగిన ఖర్చుచేయుచు సుఖసంపదలు కల్గి ఆనంద మొందుదురు.

### దేశారిష్టయోగములు

1955 ఏప్రిల్ 26—27 తేదీలనుండి గురు అతిగమన శని వక్రి, నవంబరు 12 తేదీనుండి శని రాహువుల సంబంధం. 1956 మార్చి 19 తేది నుండి శని వృశ్చికమున వక్రి ఇవి దేశమునకు అరిష్టయోగములు—

అధిక భాద్రపద నిజభాద్రపదమాసములలో సింహాంగారక యోగమువలన అతివృష్టి హానిం బులు పిడుగులు వడగండ్లు కురియుట, కొన్ని దేశములకు కొంతకాలము వర్షించకయుండును.

### సుభిక్షయోగములు

1955 ఏప్రిల్ 5 తేది గురు ఉచ్చరాశి యైన కటక ప్రవేశమువలన దేశము సకాలవర్షములు పంటలు సమృద్ధిగా యుండగలవు. ప్రజలు బ్రహ్మతేజ ఆచరణాసక్తులై చింతనలతో యుండగలరు. పంటలు పది వీసములు చక్కగా ఫలించును.

### వర్షాలు

చైత్ర వైశాఖముల తొలకరివానలు ఆరంభము = జ్యేష్ఠాషాఢముల కృషికనుకూలముగను = శ్రావణమున పైర్లకనుకూలముగను = భాద్రపద ద్వయంబున అధికాల్పవృష్ట్యయముగను = ఆశ్వయుజ కార్తీకముల సంపూర్ణముగ వర్షించి నదులు సంపూర్ణముగ ప్రవహించును.

### పంటలు

మన్మథసంవత్సరమున గురు శనులు ఉచ్చస్థులగుటవలన మెట్ట మాగాణి భూములందు సర్వ సస్యములు చక్కగా ఫలించగలవు. వర్షమునకరిపించేది బుధుడు = సైస్యపెంచేది రవి = ధాన్యము పోగుచేసేది శుక్రుడు = ఊరగ్రహము సర్వ కాల సర్వావస్థలయందు సమీపమున సస్య హితులగుటవలన = వర్షములు, పంటలు, ధాన్యములు తీసుకొనుటకు, అనగా సమృద్ధిగా యుండును. స్వల్పదోషములున్నను బాధించవు.

### రాజకీయస్థితి

రాజు శుక్రుడు, మంత్రి గురుడు, రెండు సూర్యగ్రహణములు - ఇట్లుండుట రాజ్యాంగములు, దేశాధికారులు, పాలకులు, మహోదారులు దేశములో యుండు కొంత అస్థిరత యుండునని చెప్పబడియున్నది.

### సూర్యగ్రహణములు

1955 జూన్ 20 తేది సూర్యగ్రహణము, డిసెంబరు 14 తేది సూర్యగ్రహణము, నవంబరు 29 తేది చంద్రగ్రహణము.

● మిగత 8 వ పేజీలో

## ఉగాది శుభాకాంక్ష

* * శ్రీ మోచర్ల రామకృష్ణ కవి * * *

'జయ' పట్టమ్మునకుఁ సభక్తిక నమస్కారమ్ము లర్పించి, వి
ర్భయులై 'మన్మథ' పూజసేయఁగ శుభారంభంబు గావింపుఁడీ,
నయసంపన్నుదు లాంధ్రసోదరులు విన్నాణంబ్ జగన్మంగళా
లయమౌ పుష్పకమెక్కి దాఁటుఁ డవలీలఁ గాలకూలంకషన్!



# విశ్వనాథంగారి ప్రజాపార్టీ తీర్మాన అంతర్యం?
# రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షపదవి: తిరుగా రాజధాని సమస్య?

మా విజయవాడ విలేఖరి

"అత్త తెచ్చిన కొత్త బియ్యం వండుకున్నారు,
మామ తెచ్చిన కొత్త చీర కట్టుకున్నారు,
మరిది తెచ్చిన మల్లెపూలు ముడుచుకున్నారు,
మెంతుడి చేత మొట్టికాయలు తింటున్నారు"

అని ఒక రాజ్లాని పత్రికన్న తెలియజేసే జానపదగేయం వున్నది. అలాగే వుంది ప్రకాశంగారి పంథాకూడా. గత పర్యాయము ఆంధ్ర ముఖ్యమంత్రిగా రావడమే చాలా విచిత్ర పరిస్థితులలో జరిగింది. ప్రకాశంగారిని కాంగ్రెసుకు సమ్ముఖులుగా చేయడంకోసం "మధ్యాన్ని మానేశా"నని తీర్మానంచేసి సంజీవరెడ్డిగారు ప్రకాశంగారి నాయకత్వానికి ఆమోదం తెలియజేశారు. కమ్యూనిస్టులతో చేతులు కలిపి రమ్మని డి. యస్. నాయకుడుగా ముఖ్యమంత్రి పదవి సంపాదించాలనుకున్న ప్రకాశంగారికి దక్కనీయకుండా రాజాజీ అడ్డుపడ్డారు. కాని సంజీవరెడ్డి మళ్ళీ ఆయనను ప్రధాన మంత్రిని చేసి ఆంధ్రలో తన వ్యక్తిత్వం పెంచుకున్నారు. ప్రకాశంగారి అనుచరులనబోయే వారందరూ ఆయనను ఒకరొకరుగా వదలి పోయారు. ఎన్నికల సమయానికి తప్పనిసరిగా అంటిపెట్టుకున్న విశ్వనాథంగారు తప్ప మరెవరూ ఆయన వెనకాల లేనేలేరు. "ప్రకాశం పిలుపు"గాని వ్యక్తి కనుక ఏం భయ్యాలేదు అనుకున్నారు. ఖేబర్ ప్రభృతుల ముందు సంజీవరెడ్డి తనే నాయకుడు కావాలనే భావాన్ని సమర్థించారు. సంజీవరెడ్డి తనను యింకా ప్రధానమంత్రిని చేస్తాడనే నమ్మకతో. కర్నూలులో ఖేబర్ పంపిన టెలిగ్రాంను తొక్కిపట్టి, సంజీవరెడ్డిని నాయకత్వ పోటీనుండి తప్పించడం నిరసించారు. గత అసెంబ్లీలో ప్రకాశంగారు ప్రధానిగా వున్నందువలన ఆయన ముఖం చూస్తూ మంత్రివర్గంను కదగొట్టలేని సభ్యులు వుండబట్టి సంజీవరెడ్డి ప్రకాశం, విశ్వనాథంలు తప్పని సరియైనారు. కాని నేడు ప్రకాశంగారు కొందరు శిష్యపద్ధతిలో పోటీచేసివుంటే ఏమయ్యేదో ఊహించడం అనవసరం. అందుచేత సంజీవరెడ్డిని బలపరచడం తన ముఖ్య మంత్రిత్వానికి దారితీస్తుందనే ఆశ అతియాసలని కాలక్రమేణా తెలిసింది. అయితే ప్రకాశంగారు పై గేయంలో చెప్పిన శ్రీ పద్ధతి చెరిపివారు. ఖేబర్ సలహా ఆయనకు నచ్చలేదు. కర్నూలు వెళ్లి గర్జించారు. "చిన్నవాడైన గోపాలరెడ్డి నాయకుడు కావాలంటేం? ఆంధ్ర నాయకులలో అగ్రగణ్యుడైన మిమ్మల్ని ఎంతవరకు దానికి కాదు" అని ప్రకాశంగారికి కాంగ్రెసు అధ్యక్షుడిచ్చిన టెలిగ్రాం ఆయన వద్ద సంతృప్తి పరచలేదు. విశ్వనాథంగారు ఢిల్లీ వెళ్లి చేయగలిగిందికూడా యింతే. ఏమైనా, చివరకు "మెంతుడి చేత మొట్టికాయలు" తినడం మిగిలింది. పార్టీ మీటింగులో 20వ తేదీన బహిరంగం చేస్తానని ప్రకాశంగారు చేసిన బెదిరింపులన్నీ నీటిమీది వ్రాతలు. "చాలా గ్రంథం వున్నాదిలే, చెప్పతాలే" అనే ప్రకాశంగారి ఊతపదాలు బహుశా ఆవిడ వారి పూర్వాశ్రమం – రాజకీయ జీవితంలో చేస్తున్న సేవా.

◆ ◆ ◆

ఇంతకూ "జమీన్ రైతు" జోశ్యం చెప్పి

## శ్రీ గోపాలరెడ్డిగారి ముందు వున్న రెండు సమస్యలు



బూరుగుపూడి కాంగ్రెస్ శాసనసభ్యులు
శ్రీ నీరుకొండ రామారావు



రాయచోటి కాంగ్రెస్ శాసనసభ్యులు
శ్రీ వై. ఆదినారాయణరెడ్డి

గోపాలరెడ్డిగారు ముఖ్యమంత్రిత్వం అగ్రగాములు విశ్వాసంతో చెప్పుతున్నా, వీలైనంత త్వరలో ఆయనను దింపివేయాలని చూస్తారు. అందుకోసం అధిష్టానవర్గం ఆశలు గోపాలరెడ్డిగారు పాలించలేకపోయినందున నట్లు గోపాలరెడ్డిగారి ఎన్నిక ఏకగ్రీవంగా జరిగిపోయింది. కర్నూలులో ఆంధ్రకేసరి గర్జనలు, ఖేబర్ సలహాపైన వివిధ నాయకుల నిర్ణయాలు వాగ్రాహికంతోనే ఉండిపోయాయి.

కర్నూలు పౌరోహిత్యంచేశారు. సంజీవరెడ్డిగారు నాయకత్వం ప్రతిపాదించారు; లచ్చన్న, బత్తెన రామకృష్ణారెడ్డిగార్లు బలపరచారు. ఒకరొకరుగా గోపాలరెడ్డిగారికి – యిష్టంవున్నవాళ్లూ, లేనివాళ్లూకూడా – శుభాకాంక్షలు అందచేశారు.

మొత్తం ఎన్నికల నాటకం అంటే మూడే నిమిషాలు పట్టాయి.

ప్రకాశంగారు అసలు మాట్లాడకపోవడం గమనించతగ్గ విషయం. ఇది రాబోయే తుపానుకు సూచన కావచ్చు.

గోపాలరెడ్డిగారి మంత్రివర్గం ప్రస్తుతం గానే, చిన్నమార్పులతో వుంటారని తెలుస్తుంది. ఉగాదినాటికి మంత్రివర్గం రావచ్చునంటున్నారు. గతవర్ష మంత్రివర్గంలో కూడా చర్చిస్తున్నారు.

మంత్రివర్గంలో సంజీవరెడ్డి, కళా వెంకట్రావు, డి. సంజీవయ్య, లచ్చన్న, కల్లూరు చంద్రమౌళిగార్లు నిశ్చయమంటున్నారు. ప్రజాపార్టీ తరఫున విశ్వనాథంగారిని తీసుకుంటారని కొందరు, కారని కొందరు ఏమయినా ఆంధ్రా రాష్ట్రంలో గానే మంత్రులలిస్టు బయట పడవచ్చునంటున్నారు. గోపాలరెడ్డిగారు తాత్కాలికంగా మంత్రులు కావల్సినవారిని కూర్చి అధిష్టానవర్గంతో చర్చించారనే యిక్కడ అనుకుంటున్నారు.

అసలు సంజీవరెడ్డిగారు మంత్రిపదవిని అంగీకరిస్తారా అనేది ఒక ప్రశ్నగా వుండబోతుంది ఒక వర్గం. ఎందుకంటే – తనవారికి మంత్రిత్వాలు యివ్వాలనే సమస్య కలగజేసుకొందాం. అంటే వారి అసంతృప్తిపరులనుచేసి ప్రజాపార్టీల్లో దారి పెంపటకి. అంటే మంత్రివర్గంలో చేరి సంతృప్తిపరిచేతనే సంజీవరెడ్డి – ప్రకాశం వర్గాల సహకారం లభ్యమవుతుందనుకోవడం పొరపాటవుతుంది.

విశ్వనాథంగారి ప్రజాపార్టీ తీర్మానం అంత స్వల్పంకాదు. కాంగ్రెసులో చేరిపోవడానికి వ్యతిరేకత తెలుపుతూ చేసిన తీర్మానంగా రహస్యంగా ఆంధ్రకాంగ్రెసు లెజిస్లేచరుపార్టీ వ్యవహారాల్లో కాంగ్రెస్ అగ్రనాయకుల ఓరకంటా జోక్యం చేసుకోవడాన్ని

● కొరత 8 పేజీలో



పెంటపాడు కాంగ్రెస్ శాసనసభ్యులు
శ్రీ సిహెచ్. యస్. సి. వి. మూర్తిరాజు


## ఉగాది క్రొత్తదనం
## ఉడుపుల్లోనే ఉన్నది

★ ★ ★ ★

మన్మథ సంవత్సరంలో వినారంతా
నవమన్మథునివలె వుండవలెనని మా ఆశ!

★ ★ ★ ★

| పురుషులకు | స్త్రీలకు |
|---|---|
| ఇండియా, జపాన్, పనామాట్వీడ్ | బెంబర్ జార్జెట్, ఇంగ్లీషు వుల్‌వాయిల్ రంగులో – తెలుపులో |
| ఇంగ్లీషు, జర్మను, ట్వీడ్ | బోర్కెటు, జార్జెటు ఎంబోజ్, |
| పార్కిన్సన్ సూటింగులు | ఎంబోజ్ అద్దంది, జపాన్‌స్వర్ణరేఖలు |
| ఇంగ్లీషు షర్టింగులు | ప్యారిస్‌వెల్వెట్ – ప్లవర్సు - సాదా, |
| కెనోబా సూటింగులు | నిసాకా, జార్జెట్ ప్రింటుచీరెలు |
| జపాను, చైనా సిల్కులు | లక్నో, బెనారస్, బోర్కెటుచీరెలు |
| బెడ్ హెరాల్డ్సు, | మైసూర్, చైనా, రగ్‌జార్జెటుచీరెలు |
| లెదర్ సూట్‌కేసులు | |

ఇంకా ఎన్నో పేర్లున్నవి - రకాలున్నవి -
దయచేసిరండి - చూడండి.

## రాయపరపు శంకరయ్య & సన్సు

ట్రంకురోడ్డు — నెల్లూరు

# ఐక్యకాంగ్రెస్ ఘనవిజయానికి ఆవడితీర్మానము, గత మంత్రివర్గం కారణాలుగాదు

## పంతులు తొందరపాటు - సంజీవరెడ్డిగారి ఔదార్యం-

## మంత్రులెందరుండాలె? - ఎవరెవరు? స్పీకరెవరు?

### ఆంధ్రభావతరంగాలు

మా రాజకీయ విలేకరుడు.

### పంతుల తొందరపాటు

### సంజీవరెడ్డిగారి ఔదార్యం



దర్శి కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ దిరిశాల రమణారెడ్డి

### మంత్రులెవరెవరు ?

# ఎలక్షన్ గోష్టి

### సర్వేపల్లి

### ఎందరు మంత్రులుండాలె?

### మనలోమాట

### ఏ ఏ తెగకు ఎంతవుంది?

# నెల్లూరు ముచ్చట్లు

[విమర్శకుడు]

### పంచాయితీల ఎన్నికలు

### బిట్రగుంట సెటిల్మెంటు నాటకం

### శిద్దీపురం విద్యార్థి క్యాంపు

### అవీ - ఇవీ

### స్పీకరు ఎవరు?

### మంత్రివర్గం ఎప్పుడు?

### బజారు ధరలు


## గుంటూరు-నెల్లూరు-మద్రాసులారీ(పార్సిల్)సర్వీస్

| మద్రాసు ఆఫీసు. | నెల్లూరు ఆఫీసు. | గుంటూరు ఆఫీసు. |
| --- | --- | --- |
| ..., 1/18 ..., ఫోన్ 85938. | 5/394, శ్రీరంగరాజపురం, ..., ఫోన్ 52. | C/o గుంటూరు పత్రిక, పట్నంబజార్-గుంటూరు, ఫోన్ 171. |

పై సర్వీసును నెల్లూరునుండి గుంటూరుకుగూడ ప్రారంభించాము.

యమ్. బి. లగస్. Ltd., నెల్లూరు

చిత్రజగత్ :మల్హర్

# ప్రశ్నోత్తరావళి

అన్నిప్రశ్నలు సినీఎడిటర్, జమీన్‌రైతు, 17 (రూమ్ నెం. 6) నటేశయ్యర్‌రోడ్డు మద్రాసు 17 అనే అడ్రసుకు పంపవలెను. ప్రశ్నలు చిత్రపరిశ్రమకు సంబంధించి, నవ్యమైనవిగా వుండవలెను. —సం. జ. రై.

కె. వెంకటరెడ్డి నెల్లూరు.

ప్ర: వినోదవారి 'కన్యాశుల్కం' చిత్రంలో—'మధురవాణి' పాత్రని శ్రీమతి కాంచనమాల నిర్వహిస్తోందన్న వార్త నిజమేనా?

జ: నిజమనుకోను. కలలో కూడా మధురవాణి పాత్రని కాంచనమాలకి ఇవ్వాలనుకొనరంటే నమ్మండి.

* * *

ప్ర: చీఫ్ జస్టిస్ రాజమన్నార్ గారు రచించిన అంతర్యాత్ర చలనచిత్ర నిర్మాతలు కొనుక్కున్నట్టు ప్రకటించారే. దీని మీద మీ అభిప్రాయం ఏమిటండీ?

జ: చీఫ్ జస్టిస్ రాజమన్నార్‌ని ఫిలిం కరిక్యులం ఏ ఎక్స్‌పర్ట్‌గా కలిపించింది! ఈ చీఫ్ జస్టిస్ ప్రకాశంతో చలనచిత్ర పరిశ్రమ — ఎంత కొత్త రూపం దిద్దుకొంటుందో కాలమే నిర్ణయించాలి.

రాము చెన్నపురి

ప్ర: చిత్ర ప్రపంచంలో స్పెషలిస్ట్‌గా వుండి వున్న వ్యక్తి ప్రొడ్యూసర్ అయితే లాభ నష్టాలేమిటండీ?

జ: చిత్రం సామాన్యుడి తెలివికి దూరంగా వుంటుంది. కొన్నాళ్ళకి "వన్య మృగాల కోసం బాణాలకి" అన్నట్టు అయిపోతుంది.

* * *

ప్ర: కెమెరామెన్ దర్శకుడయితే చిత్రంలో ఏలోపం కనిపిస్తుంది?

జ: "పల్లెపడుచు" చూడలేదా మీరు?

* * *

ప్ర: తారాశక్తిని ప్రొడ్యూసర్లు యితే చిత్రాలు ఎంతేక ప్రజాభిమానాన్ని చూరగొనవు?

జ: అవి సర్వసాధారణంగా వేరేరకం చిత్రాలై ప్రేక్షకులకి ఆహ్లాదాన్ని కలిగించవు. చిత్రం చూస్తున్నంతసేపూ ప్రతి సన్నివేశంలోనూ క్లోజప్‌లో ఒకే తారని చూస్తూండడం కష్టం కదూ? ఉదాహరణకి ధరణీ చిత్రాలు! చండీరాణి, చెల్లెలు, చక్రపాణి.

* * *

వి. రాఘవరెడ్డి ఆత్మకూరు

ప్ర: కృష్ణవేణి గొప్పదా? కృష్ణకుమారి గొప్పదా?

జ: కృష్ణవేణి చాలాగొప్పది!

* * *

ప్ర: ఫిలింస్టార్ కీ, రాజకీయ నేత కీ ఉన్న వ్యత్యాసం?

జ: ప్రజలకి ఫిలింస్టార్ మీద గ్లేమర్ ఉంటుంది. రాజకీయనేత మీద భక్తి ఉంటుంది.

* * *

కె. కృష్ణయ్య ఆత్మకూరు.

ప్ర: శ్రీరంజని కృష్ణకుమారి కొన్ని చిత్రాలలో నటించారు. ఆమెను గురించి ఘనంగా వ్రాశారు. ఇంతవరకూ ఆమె అంత క్లాస్ డైరెక్టర్ చేతిక్రింద నటించలేదు. కాబట్టి ఆమెలోని నటనాశక్తిని ఎక్స్‌ప్లాయిట్ కాలేదని అనుకుంటున్నాం. ఆమె బి. ఎన్. రెడ్డి దర్శకత్వంలో 'బంగారుపాప' లో నటిస్తోందికదా ఆమె ప్రతిభావంతంగా నటించి ఉంటుందంటారా?

జ: బంగారుపాప విడుదలైంది. అచిత్రాన్ని చూచి మీరే నిర్ణయించండి.

---

## సినిమా వార్తలు

# చిత్రాలకు అంకెలనామకరణం

హిందీ ఫిలింఫీల్డులో చిత్రాల నామకరణం బహువిచిత్రంగా తయారయింది. అంకెలు పేర్లు చిత్రాలకి పెడుతూ మురిసిపోతున్నారు నిర్మాతలు. ఒకరు "శ్రీ 420" అనీ, ఇంకొకరు "50–50" అనీ, మరొకరు "మిస్టర్ 840" అనీ, —ఇలా నామకరణాలు ప్రారంభమయ్యాయి. ఈ సంవత్సరం అంకెల "క్రేజ్" అనుకోవచ్చు.

◆ ◆ ◆

జయదేవ మహాకవి చిత్రాన్ని తెలుగులో నిర్మించడానికి పూనుకొంటున్నారు. ఈ ఉగాదినాడు ప్రారంభోత్సవాన్ని కూడా చేయబోతున్నట్లు తెలుస్తోంది. సి. హెచ్. నారాయణరావు జయదేవుని పాత్రని పోషించబోతున్నారు. శ్రీమతి కృష్ణవేణి, అంజలీదేవి కూడా ఇందులో నటించబోతారట. "నా చెల్లెలు" చిత్ర రచయిత అయిన "చక్రపాణి" దీనికి కథ, సంభాషణలు వ్రాస్తున్నారు. దర్శకత్వం వారణ చక్రవర్తి అయిన జయదేవుని జీవితం తెలుగుతెర కెక్కబోతోంది.

◆ ◆ ◆

ఎ. వి. ఎం. వారు నాగకంకణం ఆధారంగా నిర్మిస్తున్న తెలుగు కన్నడ చిత్రాలకి దర్శకుడు శ్రీ చిత్రపు నారాయణమూర్తి. చురుకుగా పనిసాగుతోంది. ఇందులో జానకి ఒక ప్రముఖపాత్రని పోషిస్తోంది.

◆ ◆ ◆

"ధారుణ", "మహల్" పోకడలో ఉన్న చిత్రం. ఇందులో వరలక్ష్మి భూతం గానూ, జానకి కథానాయికగానూ నటిస్తున్నారు.

◆ ◆ ◆

హీరో నాగేశ్వరరావు, కవి సముద్రాలా ఇద్దరూ ఈ నెలాఖరులో పూర్ణాయాత్ర స్పెషల్ ట్రెయిన్ మీద యాత్రలకి బయల్దేరబోతున్నట్లు తెలుస్తోంది. వీరితో పాటు డిస్ట్రిబ్యూటర్ మంగరాజు కూడా ఉంటాడట.

◆ ◆ ◆

ప్రతిభావారు నిర్మిస్తున్న "శేముర్"—"ది పిక్చర్స్ హు వాజ్ ఎ థీఫ్" అన్న ఆంగ్ల చిత్రానికి కొంతవరకూ అనుకరణ అని అంటున్నారు. పుల్లయ్య దర్శకత్వం కింద ఇది పూర్తి అయి రామారావు, అంజలి, ముక్కామల, సీతేటి, నటరాజరావు ప్రభృతులు నటించిన చిత్రం ఇది.

---


శ్రీ బాబా ట్రావెల్ సర్వీస్

బదరీయాత్ర

రెండు పూటలు భోజనము
ఉదయం మాత్రం కాఫీ
72 రోజుల యాత్రకి
టికెట్టు రూ. 400/- లే.
30—3—55 తేదిన మద్రాసునుండి
స్పెషల్ బండి బయలుదేరును.
పూర్తివివరాలకు:-
యశా. శ్రీనివాసరెడ్డి—(ప్రొప్రైటర్)
బాబా ట్రావెల్ సర్వీస్,
328, తిలక్‌రోడ్డు — తిరుపతి

పక్షవాతమునకు
PARALYSIS CURE (REGD)
(Trade Mark No. 154754)
మామందు అమోఘంగాపనిజేస్తుంది. అవ్యాధి నుండి మిమ్ములవిముక్తిచేస్తుంది. దిగులుపడవలదు. వాతం మందు రూ. 8–12–0 లు.
బొమ్మా జితేంద్ర
(బొమ్మా శేశపులు కుమారులు)
నెల్లూరు

కుష్ఠు ✶ బొల్లి
వగైరా సర్వ మేహ మచ్చలకు, సెగ, సవ్వాయివ్యాధులకు గ్యారంటీచికిత్స!
ప్రతి సంగీరం జేలాకి ప్రజలకు పూర్తిగా ఆరోగ్యము చేకూర్చుచున్న వి: మా ఔషధ రాజములే!
సలహా - క్యాటలాగు ఉచితం
జి. వి. రెడ్డి & కో., (రిజిష్టర్డు)
ఛాస్త్ర-రాశ్రమము
గోపాలపురం - తూర్పు గోదావరిజిల్లా









ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్
(స్థాపితం—1923)
ప్రధానకార్యాలయం–మచిలీపట్టణం
3 సంవత్సరముల క్యాష సర్టిఫికెట్లు

మా బ్యాంకుయొక్క అన్ని బ్రాంచీలయందును మూడు సంవత్సరముల క్యాషు సర్టిఫికెట్లు జారీ చేయబడుచున్నవి. ప్రతి రూ. 89 ల డిపాజిటునకు మూడు సంవత్సరముల అనంతరము రూ. 100/- లు యివ్వబడును.
వివరములు బ్యాంకుయొక్క ఏ ఆఫీసు నందైనను తెలుసుకొనవచ్చును.
ఏలేశ్వరపు రామచంద్రమూర్తి,
ఎం. ఏ., బి. ఎ, ఎ, ఐ బి.,
జనరల్ మేనేజరు.

నమస్త
నేత్ర శిరోరోగములకు
భృంగామలక తైలం
✶
పక్షవాతము - రక్తవాతము
కీళ్ళనొప్పులు మున్నగు
వాతవ్యాధులకు
క్షీరబల
✶
రక్తపోటు - నిద్రాభంగం
శిరోభ్రమ - మనోదౌర్బల్యములకు
మహాత్రిఫలాది తైలం
✶ ✶ ✶
డాక్టర్
సి. రామయ్యంగారు
కల్పాశ్రమము
నెల్లూరు

స్థాపితము 1920 సంవత్సరము
కుష్ఠు-బొల్లి
సమస్తచర్మవ్యాధులకుగ్యారంటీచికిత్స
కేటాగు.సలహా ఉచితము
రెడ్డి అండ్ కో.(రిజిష్టర్డు)
H.O:గోపాలపురం — తూర్పుగోదావరిజిల్లా
బ్రాంచి: కాప్పవీధి - నెల్లూరు.

20 సంవత్సరములుగా ప్రఖ్యాతిజెందిన
డాక్టర్ డి. అప్పారావుగారి
టాన్సినాల్






31,000 లకు పైగా టాన్సిల్సు (గొంతు కండలు) వాపు ఆపరేషను లేకుండా కుదుర్చబడినవి.
40 దినములకు రు 9.
20 " రు 5.
పోస్టుఖర్చు వేరు.
అన్నిమందులషాపుల్లో దొరకును
టాన్సినాల్ లేబరేటరీ
53, గోవిందప్పనాయకవీధి - మద్రాసు-1

కనకవర్షం
పొలానికి మంచి ఎరువువేస్తే
రైతులకు బంగారు పంట
పండుతుంది
జమీన్‌రైతులో ప్రకటన వేస్తే
వ్యాపారులకు కనకవర్షం
కురుస్తుంది.

## ఉగాది యాశస్సము

ఆయుర్వేద ఆచార్య
పుఱుగుండ్ల నరసింహశాస్త్రి

* * * * * *

మధుర మధుర మధుసంప
త్ప్రథిత మనోజ్ఞావతార భవ్యంబగు మ
న్మథ వత్సర మోయుత స
త్పథమున నడిపించి మమ్ము దభ్రప్రేమన్

విజయు సాధించిపెట్టిన వితత రాష్ట్ర
పాలనం బైకమత్య సంపత్తిలేక
నిలుపదని జయ మొన్న
యెన్నికలయందు
నిస్తులైక్యంబు సమకూర్చి నిర్గమించె.

ఇట్లు జయవత్సరంబు మా కిచ్చినట్టి
యైక్యసంపద కీవు దీర్ఘాయువొసగి
సుస్థిరత్వంబు ఘటియించి శుభములిమ్ము
మన్మథాబ్దంబ నీ వసమాన గతుల

ఆస్తిలో రాదగు న్యర్ధభాగంబు రా
బట్టుకోలేక బోగొట్టుకొనుట
తరతరంబులుగ నాంధ్ర ప్రాభవముగన్న
మదరాసుపై హక్కు మానుకొనుట
రాజ్యార్హమగు నగరంబు లెన్నే నుండ
పట కుటీరములకు పాలుపడుట
అన్ని సౌకర్యంబు లమరిన చోట్లుండ
వసతికై కోట్లు వ్యయంబుసేత

ఏల కలిగెనో? మరియు దా నెల కలిగె
ప్రకట విజయంబు నేటియెన్నికలయందు
నంచు మదిలోన దగ విచారించి, యింక
నైన నొకదారి నడువుడీ యాంధ్రులార.

రాజు కవియట, సంవత్సరంబుపేరు
మన్మథంబట, కలికాలమహిమ దుర్వి
హీమరట, స్వైరవృత్తి యపార మంట
కామచారంబు మిన్నంటునెమొయింక.

ప్రాభవోపేతు డుత్సాహవంతు డతుల
మంత్రకుశలుండు కవి, బుధ
మాన్యచరితు
డైన గోపాలరెడ్డి ప్రధానసచివు
డయ్యె నిక దుష్టశక్తులకగునె నిలువ.

పాలనము నీకు ఉగ్గుం
బాలన్ జేకూరెనింక భరమెయ్యది? గో
పాల నరనాథ సమగతి
బాలింపుము సకలజనుల
పరులునుతింపన్.

పాలనదాక్ష్య మిప్పటికె
పారము ముట్టెను నీకు నింక నీ
పాలన మొక్కలెక్కయె అ
పారశుభంబులు పెల్లుగల్గు నీ
పాలనమందు మాకనుచు
భావనజేసెద రెల్లవారు గో
పాలమనీషి! వారల క
భంగ సుఖంబులెసంగనేలుమా!

నూతన వత్సరమున వి
ఖ్యాతంబగు నిప్రభుత్వ కలనకు విదక
నూతన వత్సర పాలకు
లాతత సంపత్సమృద్ధి నలరింత్రుదయన్.

—

## మన దేశం

(9 వ పేజీ, కొరవ)

13,60,296 వోట్లు వచ్చాయనీ, ఆవిధంగా కాంగ్రెసుకు 90 వేల వోట్లు తక్కువవచ్చాయనీ. కాంగ్రెసు విజయాన్ని కమ్యూనిస్టులు వారి పోటుపాటులు తక్కువ అంచనా వేస్తున్నారు. కాంగ్రెసుపక్షంలో కాంగ్రెసుకు లభించిన ఒక్కొక్క స్థానానికి 29,220 ఓట్లు వచ్చాయనీ, కమ్యూనిస్టుపార్టీకి లభించిన ఒక్కొక్క స్థానానికి 180,000 వోట్లు లభించాయనీ, 27 లక్షలకుంచి ఓటర్లకు 15 మంది ప్రతినిధులే వుండడం భరయిన ప్రాతినిధ్యం కాదనీ, 6:1 దామాషా సమానత్వమనీ యిది ప్రజాస్వామ్య విధానంకాదనీ, అంధ్రలో కెంబ్లీ సరయిన ప్రాతినిధ్యసంస్థ కాదని విస్తార ప్రచారం గావిస్తున్నారు.

కాని పార్టీ బలాబలాలకు సంబంధించి అసలు వాస్తవ విషయాలేమిటో పరిశీలింతురాం. 1951 ఎన్నికలనాటికంటే యీ ఎన్నికలలో కమ్యూనిస్టులకు రెండింతలు వోట్లు వచ్చినా, వారు 169 స్థానాలలో పోటీచేసినారన్న విషయం మరువరాదు. గతసార్యంయం 67 స్థానాలలో పోటీచేసి 42 స్థానాలు పొందినప్పుడు కమ్యూనిస్టుల సరాసరివోట్లు 22 వేలు అయితే, యీసారి 16 వేల వోట్లు అన్న విషయం గుర్తించి నప్పుడు కమ్యూనిస్టులు ఎక్కువవోట్లు పొందినా ప్రజాభిప్రాయాన్ని కోల్పోయారని చెప్పక తప్పదు. అంతేగాదు ప్రాతినిధ్యరాజ్యాంగంలో వలె దామాషా ప్రాతినిధ్యంబట్టిగానీ 106 స్థానాలలో కమ్యూనిస్టుల దామాషా 59 మంది సభ్యులే రాగలరు. కాంగ్రెసుకు దామాషా 96 మంది వుంటారు. ఈ పరిస్థితి యిది అనాలవప్పుడు కమ్యూనిస్టులు దొంకతిరుగుడువాదనలు చేయడం నిజాన్ని వక్రీకరించుకుంటున్నది.

—

## విజయవాడ అడిషనల్ సబ్ కోర్టులో

S. C. No. 32 of 1955.

రాజస్థాన్ జ్యూవెలరీ ప్రొప్రైటరు దామోదర దాసు రావిడియా (సా) విజయవాడ—వాది.
అలపాటి లింగయ్య (సా) ఏటూరు, నందిగామ తాలూకా ... —ప్రతివాది

వాది ప్రతివాదిమీద యీ కేసులోవున్న దావా కేసుగా నోటీసు నిమిత్తం 5-4-1955 తేదీ వాయిదావేస్తూ యీ కోర్టువారు ప్రకటించి యున్నారు. గాన ప్రతివాదికిగల ఆక్షేపణలు వాయిదారోజు పగలు 11 గంటలకు పై కోర్టుకు హాజరై తెలియజేసుకోవలయును.

—యచ్. ఎ. పద్మనాభశాస్త్రి,
వాది అడ్వకేట్.

—

## ఎస్టేట్సు అబాలిషన్ ట్రిబ్యునల్ కోర్టు - చిత్తూరులో

O. P. No. 720 of 1954.

గన్నవరం రాజామ్మాళ్ —పిటీషనరు.
వారం లక్ష్మీనర్సయ్య వగైరాలు —రెస్పాండెంట్లు.

ఇందువల్ల 4-వ రెస్పాండెంటు వగైరా అవంతికలక్ష్మమ్మకు తెలియజేయునదేమనగా:- యీ కేసులోని దివురుకట్టు అగ్రహారము జాలాటా అద్యాయన్న గాంపెన్‌షేవన్ రావట్టు గానుక గాను యీ కేసులోని పిటీషను పిటీషనర్ దాఖలుచేసుకొనియున్నది. యిందునుగురించి మీకేమైనా ఆక్షేపణలున్నయెడల పై కోర్టువారి యెదుట వెళ్లారంలో 14-4-55 తేదీ హాజరై తెలుపుకోవలయును.

— కె. ఎ. రమణారెడ్డి,
పిటీషనరు అడ్వకేట్.

—

## కావలి డి॥ ము॥ కోర్టులో

N. O. S. No. 350 of 1950.

మాదాల పొలతమ్మగారు —వాది.
(1) రెడ్లాల లక్ష్మయ్య (2) ఆ శేషగిరి (3) ఆ వెంకమ్మ (2, 3 మైనర్లు అయినందున) గార్డియన్ తండ్రి 1-వ ప్రతివాది - పాట్రపల్లె - పురసహిత తాలూకా —ప్రతివాదులు.

యీ కేసులో ప్రతివాదుల తాలూకా పాట్రపల్లె గ్రామంలోని భూములను వాది జప్తు చేయించి యీలంపాట కోరియున్నందున యీలంపాట నిర్ణయించు నిమిత్తం 9-4-1955 తేదీ వాయిదా వేయబడినది. ఆక్షేపణలున్నవారు పై కోర్టుకు హాజరై తెలుపుకోవలెను.

— వి. వి. శేషగిరిరావు-వాదిఅడ్వకేట్.




Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press, 170. Thipperajuvari St. Nellore.